శ్రీశైలం, ఊటీకి ఆర్‌టిసి ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఆర్టీసీ-1 డిపో నుంచి శ్రీశైలం, ఊటీకి ఆర్టీసీ బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజరు మూరే వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 8న శ్రీశైలంకు సూపర్ లగ్జరీ బస్సు ఉదయం 3 గంటలకు మదనపల్లెలో బయలుదేరి దేవునికడప, ఒంటిమిట్ట, బ్రహ్మంగారిమఠం, చూసుకొని, శ్రీశైలంలో రాత్రి ఉండి అక్కడ మరుసటి రోజు ఉదయం 6 గంటలకు బయలుదేరి మహానంది, యాగంటి, అహోబిలం చూసుకొని మదనపల్లెకు చేరుతుందన్నారు. పోనురాను ఒకరికి చార్జీ రూ. 2000లు నిర?యించామని తెలిపారు. అలాగే ఈనెల 10న సూపర్ లగ్జరీ ఊటీకి బయలుదేరివెళ్లి ఊటీలోని ప్రదేశాలు సందర్శించి ఒక్కరోజు అక్కడే బసచేసి మరుసటి రోజు ఉదయం 6 గంటలుకు బయలుదేరి పైకార షూటింగ్ స్పాట్, ముదుమలై ఫారెస్టు, బండిపూర్ ఫారెస్టు మీదుగా మైసూరు వెళ్లి ప్యాలెస్, జూపార్కు, బృందావన్ గార్డెన్, చూసుకున్న తరువాత అక్కడ నుంచి బయలుదేరి 13 ఉదయం మదనపల్లెకు చేరుతుందన్నారు. ఇందులో పోనురాను ఒకరికి టికెట్ ధర రూ.2250గా నిర్ణయించామని తెలిపారు. మరిన్ని వివరాలకు మార్కెటింగ్ టీం బాబి 9441646104, రెడ్డప్ప 9440249483 సంప్రదించాలని కోరారు.

కమలాపురం ఎమ్మెల్యే ఓ భూకబ్జాకోరు!

బహిరంగ సభలో నారా లోకేష్
1500 కిలోమీటర్ల శిలాఫలకం ఆవిష్కరణ

బహిరంగ సభలో మాట్లాడుతున్న నారా లోకేష్

ప్రజాశక్తి-చెన్నూరు

కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ఓ భూ కబ్జాకోరని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పేరుతో లోకేష్ చేపట్టిన పాదయాత్ర 117 రోజుకు చేరుకుంది. సోమవారం మైదుకూరు నియోజకవర్గం ఖాజీపేట మండలంలోని చెన్నముక్కపల్లె విడిది కేంద్రం నుంచి పాదయాత్ర ప్రారంభమై కమలాపురం నియోజకవర్గంలోకి చెన్నూరు మండలంలోకి ప్రవేశిస్తుంది. కొండపేట, చెన్నూరు, ఉప్పరపల్లి క్రాస్, రామనపల్లె క్రాస్, చిన్నమాచుపల్లి, శేషయ్యవారిపల్లి మీదుగా కడప అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుంది. ఇర్కాన్ సర్కిల్, ఆలంఖాన్‌పల్లి వద్ద 1500 కిలోమీటర్లకు పాదయాత్ర చేరిక సందర్భంగా శిలాఫలకం ఆవిష్కరించారు. వినాయక్‌నగర్ జంక్షన్, కడప శివారు బిల్టప్ సర్కిల్ విడిది కేంద్రం వరకూ పాదయాత్ర సాగింది. ఆయా ప్రాంతాల్లో స్థానికులు, రైతులు, ముస్లింములు, దివ్యాంగులతో ముఖాముఖి, మాటామంతి, సమావేశాలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. పాదయాత్ర సందర్భంగా పలుచోట్ల లోకేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ఇసుక, మట్టి, గ్రావెల్ దందా, భూకబ్జాలకు కమలాపురాన్ని కేర్ ఆఫ్ అడ్రస్‌గా మార్చేసాడన్నారు. కొందరికి తాగుడు అంటే వ్యసనం మరి కొందరికి జూదం వ్యసనం ఎమ్మెల్యేకు మాత్రం భూకబ్జాలు అంటే వ్యసనమని తెలిపారు. పూర్వం బకాసురుడు ఊరికి ఒకరిని బలికోరినట్టుగా రవీంద్రనాథ్‌రెడ్డి పేదలు, ప్రభుత్వ, చివరికి శ్మశాన భూముల్ని సైతం కబ్జా చేస్తున్నాడని విమర్శించారు. కడప టౌన్ శివారు ప్రాంతంలో రూ.200 కోట్లు విలువ చేసే 54 ఎకరాల భూమిని కొట్టేసాడన్నారు. ఇప్పుడు అక్కడ వెంచర్ వేసి సెంటు రూ.13 లక్షలకు అమ్మేస్తున్నాడని తెలిపారు. లేపాక్షి భూములు లేపేయడానికి భారీ స్కెచ్ వేసాడన్నారు. రూ.20 వేల కోట్లు విలువైన 9 వేల ఎకరాల భూమిని చీప్‌గా రూ.500 కోట్లకు కొట్టేయడానికి ఒక కంపెనీలో కొడుకుని డైరెక్టర్‌గా చేర్చాడన్నారు. సర్వారాయ ప్రాజెక్టు సమీపంలో 400 ఎకరాలు ఆక్రమించి చేపల చెరువులు, పండ్ల తోటలు వేసాడన్నారు. వల్లూరు మండలం గొటూరు వద్ద రూ.100 కోట్ల విలువ చేసే పీర్ల మాణ్యం కబ్జా చేశారని తెలిపారు. కడప నగరంలోని మామిళ్ళపల్లె రెవెన్యూ పొలం సర్వే నెంబర్ 39, 60లో సుమారు రూ.130 కోట్లు విలువ చేసే 18 ఎకరాల భూమి కబ్జా చేశారన్నారు. వల్లూరు రెవెన్యూ ఆఫీస్ సమీపంలో రూ.7 కోట్లు విలువ చేసే భూమి కబ్జా చేశారన్నారు. కడప నగర శివార్లలో జయరాజ గార్డెన్ వద్ద పేదలను బెదిరించి రూ.130 కోట్లు విలువ చేసే చేసే 18 ఎకరాలను స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. పెండ్లిమర్రి మండలంలోని పొలతల పుణ్యక్షేత్రం సమీపంలో బినామీ పేర్లతో సుమారు 200 ఎకరాలు స్వాధీనం చేసుకున్నారన్నారు. బుగ్గ వంకను ఆక్రమించి ఏకంగా థియేటర్ కట్టాడన్నారు. కడప, కమలాపురంలో ఉన్న చుక్కల భూములను కాజేస్తున్నాడని తెలిపారు. సర్వారాయ సాగర్ వలన బాగుపడింది ఇద్దరేనని జగన్, ఆయన మేనమామనేనన్నారు. పెండ్లిమర్రి, వల్లూరు, సీకే దిన్నె మండలాల్లో చెరువులు మొత్తం కొల్లగొట్టి అనుచరులు కలిసి మట్టిని దోచుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజాధారణ చూసి జగన్ ఓర్వలేకపోతున్నారని తెలిపారు. నాపై కోడిగుడ్లు వేస్తే నీ కడుపు మంట తగ్గదన్నారు. క్లైమోర్ మైన్లకే భయపడని కుటుంబం మాదన్నారు. రూ.28 కోట్లతో టిడిపి హయాంలో హజ్ హౌస్ నిర్మించామని, ఆ భవనాన్ని వాడకుండా వదిలేసారని తెలిపారు. మైనార్టీలపై జగన్‌కి ఎంత కక్షో చెప్పడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలన్నారు. డిప్యూటీ సిఎం అంజాద్ బాషా సిఎంని ఎందుకు నిలదీయడం లేదన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పాత పథకాలు అమలు చేయడంతో పాటు, ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తామన్నారు. ఉద్యోగస్తులను వేధిస్తున్నాడని, టీచర్లను లిక్కర్ షాపుల ముందు నిలబెట్టి అవమానించాడన్నారు. వారంలో సిపిఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా పట్టించుకోలేదన్నారు. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడన్నారు. రాక్షసపాలనను అంతమొందిస్తేనే కడప జిల్లా వాసులకు స్వేచ్ఛ కలుగుతుందని తెలిపారు. సిఎం సొంత జిల్లాలోనే ప్రజల్లో తీవ్రస్థాయిలో అసంతృప్తి ఉందని, కడప జిల్లాలోనూ జగన్ పనైపోయిందని పేర్కొన్నారు. జగన్‌ను నమ్ముకున్నవారే వైసిపి నుండి బయటకు వస్తున్నారని, ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ జగన్‌కు కడప జిల్లాలో ఎదురుగాలి వీచిందని పేర్కొన్నారు. ఇసుక మాఫియా ధనదాహం కారణంగా అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 61 మంది అమాయకులు బలయ్యారని, వారికి ఇంతవరకు ఎటువంటి పరిహారం అందజేయలేదని పేర్కొన్నారు. నాలుగేళ్లుగా ఇసుక ద్వారా జగన్ అండ్ కో రూ.10 వేల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. నదుల నుంచి ఇసుకను పొరుగు రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు. నదీజలాలను పరిరక్షిస్తూ ఇసుక విధానాన్ని సరళీకరించి స్థానికులకు అందుబాటులోకి తెస్తామని చెప్పారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

లాభసాటి వ్యవసాయం టిడిపితోనే సాధ్యం

ప్రజాశక్తి-రాయచోటి

లాభసాటి వ్యవసాయం చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా పేర్కొన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో రైతు నాయకులతో చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏరువాక పౌర్ణమి అంటే రైతులకు అతి పెద్ద పండుగని తొలకరి ఆసన్నమయ్య సమయంలో దున్నడానికి సిద్ధంగా ఉన్న పంట పొలాన్ని శుద్ధి చేసుకుని సేద్యం మొదలుపెట్టే ఉత్సవమే ఏరువాక భూమిని పశువులను సేద్యం పనిముట్లను పూజించే పండుగన్నారు. చంద్రన్న పాలనలో వ్యవసాయాన్ని పండగ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో జగన్ నాలుగేళ్ల పాలనలో అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో కూరుకు పోయారన్నారు. రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవని రైతు భరోసా పంట నష్టపరిహారం సున్నా వడ్డీ రుణాలు ధాన్యం కొనుగోలు రైతులకు యంత్ర పరికరాలు పంపిణీలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. మోటర్లకు మీటర్లు పెడుతూ రైతుల మెడలకు ఉరితాడు బిగిస్తున్నారు. రూ.3000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి 4000 కోట్లతో ప్రకృతి విపత్తుల నిధి ఏర్పాటు చేస్తామంటూ జగన్ మోసం చేశారన్నారు. జగన్ వచ్చిన తర్వాత పాత పథకాలకు కొన్నిటికి పేర్లు మార్చారన్నారు .అన్నదాతలను ఆదుకునేందుకు చంద్రన్న అమలు చేసిన అనేక పథకాలు రద్దు చేశారన్నారు చంద్రన్న పాలనలో వ్యవసాయ రంగంలో సగటున 11 శాతం వ ృద్ధిరేటు సాధించడం జరిగిందన్నారు. పట్టిసీమ ద్వారా గోదావరి కృష్ణ నదులు అనుసంధానం చేశారన్నారు. దేశంలోనే ఎక్కువ అప్పులు ఉన్నట్లు సర్వేలో తేలిందన్నారు. రైతులు ఆత్మహత్య చ రైతులకు ఉచితంగా బోర్లు వేయిస్తామని చెప్పి చేతులెత్తిసారన్నారు. జగన్ రెడ్డి చెప్పేదొకటే చేసేది ఒకటి అని ఇప్పటికైనా రైతు వ్యతిరేక విధానాలు విడనాడి కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఖాదర్ వలీ, ఐటిడిపి సోషల్ మీడియా రాయచోటి కన్వీనర్ సర్దార్ అలీ ఖాన్, తెలుగు యువత రాజంపేట పార్లమెంటరీ కార్యదర్శి జావేద్, రైతు విభాగం అధ్యక్షుడు పార్థసారధి రెడ్డి ,హరి, అమర్నాథ్ రెడ్డి, రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి కొట్టే చలపతి, మైనార్టీ నాయకులు అతవుల్ల, టిడిపి సీనియర్ నాయకులు గన్ మెన్ రాజు, మల్సూర్,జొన్న శ్రీనివాసులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలతో విజ్ఞానం పెంపు

ప్రజాశక్తి-వాల్మీకిపురం

ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని స్థానిక గ్రంథాలయ అధికారి రమాపతి అన్నారు. సోమవారం స్థానిక గ్రంథాలయంలో ఫ్యాన్సీ దుస్తుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ వేసవి శిక్షణా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పుస్తక విజ్ఞానం జీవిత ఉన్నతికి ఉపయోగపడుతుందన్నారు. గ్రంథాలయాంలో పాఠ్య పుస్తకాలు, నవలలు, పరిజ్ఞానం పెంపొందించే పుస్తకాలు, పత్రికలు అందుబాటులో ఉన్నాయన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో పరిజ్ఞానం అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. పోటీల్లో గెలుపొందిన వారికి గ్రంథాలయ వేసవి శిక్షణ ముగింపు రోజున బహుమతులను అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు యామిని, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

ఫ్యాన్సీ దుస్తుల పోటీల్లో పాల్గొన్న చిన్నారులు

మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

పకడ్బందీగా జలశక్తి అభయాన్ అమలు

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో జలశక్తి అభియాన్ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేసి నీటి వనరులను పెంపొందించేందుకు అన్ని శాఖలు సమన్వయంగా కృషి చేయాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ వీడియో కానారేన్స్ హాల్లో జిల్లాలో జరుగుతున్న జలశక్తి అభయాన్ కార్యక్రమాలు, జగనన్నకు చెబుతాం అర్జీల పరిష్కారంపై వివిధ శాఖల అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నీటి పొదుపు చర్యలను పటిష్ఠంగా అమలు పరచాలన్నారు. ఇందుకు సంబంధించి వర్షపు నీటి విలువ, సాంప్రదాయ మరియు ఇతర నీటి వనరుల ట్యాంకులకు పునరుద్ధరణ, పునర్ వినియోగం, బోర్వెల్ రీఛార్జిలు, పరివాహక నీటి వనరుల అభివ ృద్ధి, అటవీ ప్రాంతంలో నీటి సంరక్షణ కార్యక్రమాల అమలు తదితరాలపై సమీక్షించారు. ఆయా అంశాలకు సంబంధించి డ్వామా శాఖ పీడీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో చేపట్టిన చర్యలను వివరించారు. జల వనరుల శాఖ ద్వారా జిల్లాలో ఉన్న చెరువులు దానికింద ఉన్న ఆయకట్టు, నీటి వినియోగము లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు, సప్లై చానల్స్, ఎంఐ ట్యాంక్స్ నిర్వహణ, భూగరజేల శాఖ ద్వారా జిల్లాలో ఎన్నిచోట్ల ఫీజో మీటర్లు ఏర్పాటు చేశారు, అవి ఉన్నచోట గత ఏడాది మే నుంచి ఈ ఏడాది మే మాసం వరకు ఎన్ని ప్రాంతాలలో భూగరజేలం పెరిగింది, ఎన్నిచోట్ల తగ్గింది తదితర అంశాల్లో నివేదికను సమర్పించాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్, సూక్ష్మ నీటి సాగు, వ్యవసాయ ఉద్యాన శాఖల ద్వారా నీటి నియోగ కార్యక్రమాలు సమీక్షించారు.అంతకు ముందుగా జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారం పై అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుతాం కార్యక్రమంలో అందిన అర్జీలను ఎప్పటికప్పుడు వెంటనే పరిష్కరించాలన్నారు. రీఓపెన్ ఆర్జీల పై ప్రత్యేక ద ృష్టి పెట్టాలి. అర్జీదారునికి సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపకపోవడం వల్ల అర్జీలు వివాదం కావడం జరుగుతోందన్నారు. సదరు రీఓపెనైనా అర్జీలను మరొకసారి క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో వాస్తవాలను క్రోడికరిస్తూ అర్జీ సమస్యకు సరైన పరిష్కారాన్ని అందజేయాలని ఆదేశించారు. అనంతరం వివిధ అంశాలలో సమీక్షించి పలు సూచనలు జారీ చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఎఫ్ఓ వివేక్, డిఆర్ఓ సత్య నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి

ప్రజాశక్తి- కాశినాయన

మండల కేంద్రం చుట్టూ ఐదు కిలోమీటర్ల లోపు ఉన్న ప్రభుత్వ భూమిని పేదలకు పంపిణీ చేయొద్దనే జిఒను రద్దు చేసి వెంటనే ఖాళీగా ఉన్న ప్రభుత్వ బంజర భూమిని అర్హత గల పేదలకు వెంటనే పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కమిటీ అధ్యక్షుడు వీరయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన కాశినాయన మండలంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఈ జిఒ భూ కబ్జాదారులకు ఉపయోగపడుతుందని దీనివల్ల పేదలు ఎంతో నష్టపోతున్నారని పేర్కొన్నారు. సాగులో ఉన్న భూములు కూడా పటా ఇవ్వకపోవడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వం ఇలాంటి జిఒలు పెట్టడం వల్ల భూ కబ్జాదారులకు ఉపయోగపడుతుంది తప్ప ప్రభుత్వానికి కానీ పేద ప్రజలకు ఎలాంటి ఉపయోగ ఉండదని పేర్కొన్నారు. ఇప్పటికే ఎక్కడ ఖాళీ స్థలం ఉన్న ఎక్కడ బంజర భూమి ఉన్న అధికార పార్టీ వాళ్లు కబ్జా చేస్తున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. మండలంలోని నాయనపల్లె పొలంలో దాదాపు 150 ఎకరాల భూమిని అధికార పార్టీ నాయకులు చదును చేస్తుంటే రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

అతిసార నియంత్రణకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

అతిసార నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, మంగళవారం నుంచి 17 వరకు జిల్లాలో ఉధృత అతిసార నియంత్రణపై ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేసి అతిసారను అరికట్టాలని కలెక్టర్ గిరీష వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో ఉధృత అతిసార నియంత్రణ కార్యక్రమాలపై వైద్యారోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయన మాట్లాడుతూ జిల్లాలో అతిసార వ్యాధి అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అతిసారం వల్ల విరేచనాలు ఎక్కువ అయి బలహీనపడతారని, విరోచనాల నివారణలో ఓఆర్ఎస్, జింక్ వాడకంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు అమలు చేయాలన్నారు. పిల్లలకు విరోచనాలు అవుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా ఆశ, ఎఎన్ఎంల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ఓఆర్ఎస్, జింక్ మాత్రలు సమీపంలోని ఆరోగ్య కార్యకర్త వద్ద ఉచితంగా లభిస్తాయన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. ఓఆర్ఎస్ కలిపిన తర్వాత 24 గంటల్లోపు దాన్ని ఉపయోగించాల్సి ఉంటుందని బిడ్డకు విరేచనాలు అయిన ప్రతిసారి క్రమం తప్పకుండా ఓఆర్ఎస్‌ను తాపాలన్నారు. విరేచనాలు తగ్గినప్పటికీ 14 రోజుల వరకు జింకు మాత్రలు వాడాల్సి ఉంటుందని ఆ సమయంలో బిడ్డకు తల్లిపాలు తప్పనిసరిగా పట్టించాలని ఈ విషయాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లాలో ఎన్‌సిడిసిడి సర్వే లక్ష్యాలను పూర్తి చేయాలని, రక్తహీనతలతో బాధపడుతున్న వారిని గుర్తించి ఎప్పటికప్పుడు రక్త పరీక్ష నిర్వహించి వారిలో రక్తం మెరుగుదల అయ్యేందుకు క ృషి చేయాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ లో ఇంటి వద్ద వైద్య సేవలు అందించడంతోపాటు డయాబెటిస్ హైపర్ టెన్షన్ రోగులకు తరచు వైద్య పరీక్షలు నిర్వహించాలని హాస్పిటల్స్ లో జనరల్ ఓపీ సంఖ్యను మరింత పెంచాలన్నారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి వివిధ అంశాలలో సమీక్షించి పలు సూచనలు జారీ చేశారు. సమీక్షలో డిఎంహెచ్ఓ డాక్టర్ కొండయ్య, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

శాస్త్రీయ సమాజ నిర్మాణమే లక్ష్యం : జెవివి

పోస్టర్ ఆవిష్కరిస్తున్న జెవివి నాయకులు

ప్రజాశక్తి-కడప అర్బన్

శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం జెవివిలో సభ్యులుగా చేరాలని జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం రవీంద్ర నగర్ లోని జెవివి కార్యాలయంలో శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం జన విజ్ఞాన వేదికలో సభ్యులుగా చేరండి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర ప్రచార ఉద్యమంలో 35 సంవత్సరాల ప్రస్థానం గల జన విజ్ఞాన వేదిక ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్, స్వావలంబన కోసం సైన్స్ అనే నినాదంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ పనిచేస్తూ ఉండదని తెలిపారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడి.దేవదత్తం మాట్లాడుతూ మనిషి ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకునే శక్తి మనిషికే ఉందన్నారు. మనం చేసే శాస్త్రీయ ఆలోచన క్రమాన్ని ఆటంకపరిచే శక్తులు, అడ్డుకునే శక్తులు, సామాజిక వ్యవస్థలో ఉన్నాయని చెప్పారు. అలాంటి హేతు విరుద్ధ శక్తుల పట్ల ప్రజలను నిరంతరం అప్రమత్తం చేసే కర్తవ్యం చేస్తున్నది జన విజ్ఞాన వేదికన్నారు. అనేక రంగాలలో మునుపెన్నడూ ఊహించని మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్రవ్యాప్త సైన్స్ కళాజాతాలను స్వతంత్రంగా జయప్రదంగా నిర్వహించిందని తెలిపారు. తెలుగు ప్రజల భావ విప్లవ పైతాలికుడు కందుకూరి "ప్రస్తుతం పాత క్రొత్తల మధ్య, సత్యాసత్యముల మధ్య పోరాటం కొనసాగుతుందని చెప్పారు. జనవిజ్ఞాన వేదికలో సభ్యులై ప్రజాసైన్స్ ఉద్యమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు వెంకటరామరాజు, సమీర్‌బాషా, శ్రీరాములు, ఆరోగ్య విభాగం కమిటీ కన్వీనర్ డాక్టర్ చక్రధర్, నగర కమిటీ అధ్యక్షులు అబ్బాస్ వల్లి, జిల్లా కార్యదర్శి రాజేష్, నగర్ కమిటీ కార్యదర్శి కరీముల్లా పాల్గొన్నారు.

అర్జీలను సత్వరం పరిష్కరించండి : గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

ప్రజా సమస్యలను వెనువెంటనే పరిష్కరించేందుకు జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం ద్వారా అందిన అర్జీలను సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ గిరీష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ "జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గిరీషతోపాటు జెసి ఫర్మాన్ అహ్మద్, డిఆర్వో సత్యనారాయణలు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. ఇందుకు ఆయా శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలని, మరలా అర్జీ రీ ఓపెన్ కాకుండా నాణ్యతగా ఎండార్స్మెంట్ చేయాలని సూచించారు. దరఖాస్తులు పెండింగ్ ఉండరాదని బియాండ్ ఎస్ఎల్ఏలో ఉన్న దరఖాస్తులపై ద ృష్టి పెట్టి వెంటనే పరిష్కారం చూపాలన్నారు. అర్జీ నాణ్యతగా పరిష్కరించడం, సరైన విధంగా అర్జీదారునికి ఎండార్స్మెంట్ చేసే విధానంలో సిబ్బందికి శిక్షణ నిర్వహించాలని శాఖాధికారులకు సూచించారు. హెచ్ఓడి లాగిన్ లలో ఆ శాఖకు సంబంధించి నమోదయ్యే అన్ని దరఖాస్తులు కనపడాలని ఒకవేళ అందులో ఏదైనా సమస్య ఉంటే కలెక్టరేట్ ఏఓను కలిసి సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

మోకాళ్లపై కూర్చుని సమస్యలు తెలుసుకున్న జెసి

కలెక్టరేట్లో సోమవారం జగనన్నకు చెబుదాం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. వీరబల్లి మండలం వంగిమలకు చెందిన వికలాంగురాలు ఎస్.జరీనాబేగం పాకుతూ కార్యక్రమంలో అర్జీ సమర్పించడానికి వచ్చారు. దీనిని గమనించిన జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అర్జీదారురాలు వద్దకే వచ్చి నేలపై మోకాళ్లమీద కూర్చుని సావధానంగా ఆమె సమస్యను ఆలకించారు. చిన్నప్పుడు పోలియో వల్ల తన రెండు కాళ్లు చచ్చు బడిపోయాయని నడవలేని పరిస్థితిలో ఉన్నానని మూడు చక్రాల వాహనం మంజూరు చేయాలని వేడుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అర్హతలను పరిశీలించి ఆమెకు వెంటనే మూడు చక్రాల వాహనం మంజూరు చేయాలని జిల్లా వికలాంగ సంక్షేమ శాఖ అధికారికి జాయింట్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్, జెసి

సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న జనసేన నాయకులు

మౌలిక సదుపాయలు కల్పించాలి

- సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాలో నాయకులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మండలంలోని బికెపల్లితో పాటు గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని జనసేన పార్టీ నాయకులు డాక్టర్ మై ఫోర్స్ మహేష్ తెలిపారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి అనంతరం ఆర్డీవోకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీరు మురుగునీటి కాలువలు రోడ్లు 20 రోజుల్లోపు పనులు ప్రారంభించక పోతే నిరసన దీక్షలకు దిగుతామని పేర్కొన్నారు. 75 రోజులుగా మదనపల్లి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి ప్రజల సమస్యలు తెలుసుకోవడమే లక్ష్యంగా మేము ప్రారంభించిన జనం కోసమే జనసేన పాదయాత్రలో భాగంగా గత తొమ్మిది రోజులుగా మదనపల్లి నియోజకవర్గంలోని బికేపల్లి లో పర్యటిస్తున్నప్పుడు ఏ ఇంటికి వెళ్లిన ప్రతి ఇంటి ముందు మురుగునీటి కాలువలు ఏ ఇంటికి తాగునీరు వ్యవస్థ లేదు రోడ్డు వ్యవస్థలు లేవు కనీసం వీధిదీపాలు లేని పరిస్థితి ప్రజలు కష్టాలు చూసి చెల్లించి పోయామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్‌కి బికెపల్లి సమస్యలపై వినతిపత్రం అందజేసి 20 రోజులు లోగా పనులు ప్రారంభించక పోతే మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన దీక్షలు చేపడతామని తెలియజేశారు. బికెపల్లిలో ప్రతి ఇంటికి తాగునీరు వ్యవస్థ గాని, మురుగునీటి కాలువలు గాని, రోడ్లు గాని పనులు త్వరగా ప్రారంభించాలని కోరారు. సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లేకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బికేపల్లి వాసులు, జనసేన పార్టీ నాయకులు అప్సర్, శమీ రమణ, జాఫర్, అయ్యాజ్, జనసేన పార్టీ వీర మహిళ నాయకురాలు మల్లిక, శోభా, సునీత తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-పీలేరు

రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. సోమవారం పీలేరు మండలంలోని గూడరేవుపల్లి, వేపులబైలు పంచాయతీల్లో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలు, కుల మతాలకు అతీతంగా అర్హులైన పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలకు ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదరించి, ఆశీర్వదించి మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని పేర్కొన్నారు. వేపులబైలు సచివాలయం ముందు జరిగిన కార్యక్రమంలో పంచాయితీకి చెందిన 150 మంది రైతులకు సంబంధించిన చుక్కల డికెటి భూములను రెగ్యులర్ చేస్తూ ప్రభుత్వం మంజూరు చేసిన పట్టాలను రైతులకు పంపిణీ చేశారు. ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఇచ్చాన హామీల్లో ఇప్పటికే 90 శాతంకు పైగా అమలు చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి ఏటి రత్నశేఖర్ రెడ్డి, పీలేరు గూడరేవుపల్లి రేపుల బైలు పంచాయతీల సర్పంచులు డాక్టర్ షేక్ హబీబ్ బాష, దండు జగన్మోహన్ రెడ్డి, చంగల్ రాయుడు, వైస్ ఎంపీపీ రైల్వే చలపతి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి హుమయూన్, నాయకులు మిట్టపల్లి రమేష్ రెడ్డి, ఎంపీటీసీ మధుసూదన్ రెడ్డి, నారాయణరెడ్డి, భాస్కర్ రెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలతో పాటు తహశీల్దార్ ధనుంజయులు, ఎంపిడిఓ మురళీమోహన్ రెడ్డి, ఇతర మండల స్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతులకు పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చింతల

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ శ్రీనివాసులు

సమస్యలపై నోరెత్తని ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-ములకలచెరువు

మండలంలో నెలకొన్న సమస్యలపై కనీసం ప్రజాప్రతినిధులు ఏ మాత్రం నోరెత్తడం లేదు. సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి సాయిలీలా అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పలువురు అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు హాజరు కాలేదు. అధికారులు ఆయా శాఖల వారిగా ప్రగతి నివేధికలను చదివి వినిపించారు. అనంతరం తహశీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలో అర్హులైన వారు రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.ప్రతి గ్రామంలో కర్ణాటక మద్యం యధేచ్ఛగా అమ్మకాలు జరుపుతున్నారని ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తెచ్చారు. జడ్‌పి హైస్కూల్ ప్రాంగణంలో ఆకతాయిలు మద్యం సేవించి అల్లర్లకు పాల్పడుతున్నారని అన్నారు. ఎస్ఇబి అధికారులు కర్ణాటక మద్యం అరికట్టడంలో విఫలం అవుతున్నారని, నేరస్థులపై కేసులు నమోదు చేయకుండా మామూళ్ల మత్తులో మునిగిపోయారని వాపోయారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు నివేదిక పంపాలని సభదృష్టికి తెచ్చారు. అనంతరం ఎంపిడిఒ మాట్లాడుతూ మండలంలో నెలకొన్న సమస్యలు పరి ష్కరానికి ఆయా శాఖల అధికారులు కృషి చేయాలని కోరారు. సమావేశంలో ఎంఇఒ వెంకట రమణ, ట్రాన్స్‌కో ఎఇ రామలక్ష్మణ్, సర్పంచులు రాంబాబు, జయచంద్రకుమార్, రెడ్డెప్ప, రహ్మత్, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-రామాపురం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర మంగళవారం కడప నగరానికి చేరుకుంటున్న సందర్భంగామండల టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి రమేష్‌కుమార్‌రెడ్డి, మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి రామకృష్ణగౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నారా లోకేష్ పాదయాత్రకు అపూర్వ స్పందన లభిస్తోందన్నారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌ఛార్జి రాంబసిరెడ్డి సీతారాంరెడ్డి, నర్సిరెడ్డి, బసిరెడ్డి పాల్గొన్నారు.

పశు వైద్యశాలలో ఉద్యోగాలకు ఆహ్వానం

ప్రజాశక్తి-కలికిరి

ప్రభుత్వ పశు వైద్యశాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తున్నట్లు డాక్టర్ వెంకటమునినాయుడు తెలిపారు. వైఎస్ఆర్ సంచార పశు వైద్యశాలలో ఖాళీగా ఉన్నపోస్టులను భర్తీ చేయడం కోసం జిల్లా పశుసంవర్ధక కార్యాలయం వారు నివేదిక అందించడం జరిగిందని అన్నారు. పశువైద్యులు, పారావేట్, పైలెట్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పైలట్ (డ్రైవర్)కి వయసు పరిమితి 35సంవత్సరాలు, పదవ తరగతి పాసై, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, రెండు మూడు సంవత్సరాలైనా అనుభవం ఉండాలని తెలిపారు. ఆసక్తిగలవారు జాయింట్ డైరెక్టర్, డైరెక్టర్ ఆఫ్ అనిమల్ హస్బెండరీ, మున్సిపాలిటీ ఆఫీస్ దగ్గర , రాయచోటి. ఫోన్ నెంబర్ 9908584874 ను సంప్రదించాలని కోరారు.

చుక్కల భూములకు శాశ్వత పరిష్కారం

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఒక్కరేనని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. ఆయన దిశ నిర్దేశాలకు అనుగుణంగా తామంతా పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రజల కష్టనష్టాలను స్వయంగా చూసిన వ్యక్తి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతున్నారని అన్నారు. మండలంలోని అగ్రహారం, వెంగంవారి పల్లి, తవళం గ్రామాలలో 207 మంది రైతులకు సంబంధించిన సుమారు 70 ఎకరాల చుక్కల భూమిని పట్టా భూమిగా మార్పు చేసి వారికి శాశ్వత పట్టాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు అండగా నిలబడేది వైసిపి ప్రభుత్వమేనని, అటువంటి ప్రభుత్వాన్ని రైతులంతా ఆశీర్వదించి అండగా నిలబడాలని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ సిఆర్.మంజుల, భూ రీసర్వే డిటి సిరాజుద్దీన్, ఎంపిపి నరసింహులు, సింగిల్ విండో అధ్యక్షుడు రెడ్డిశేఖర్‌రెడ్డి, ఆర్‌బికె చైర్మన్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, వైసిపి మండల ఇన్‌ఛార్జి ఆర్ఐ రమణారెడ్డి, విఆర్ఒలు, సర్పంచులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఐటిఐలో అప్రెంటీస్ మేళా

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలోని టిఎన్‌విఎస్‌ఆర్‌ఎం ప్రభుత్వ ఐటిఐలో ఈనెల 12 నుంచి ప్రధానమంత్రి అప్రెంటీస్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ శేషారెడ్డి తెలిపారు. ఈ అప్రెంటిస్ మేళాకు వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరై అభ్యర్థులను ఎంపిక చేసుకుంటారని తెలిపారు. జిల్లాల్లో ఐటిఐ పూర్తి చేసుకున్న విద్యార్థులందరూ ఈ అప్రంటీస్ మేళాలో పాల్గొనవచ్చునని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు అప్రెంటీస్ విధానంలో ఉపాధి కల్పిస్తామన్నారు. వివరాలకు 8008725569 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

రైల్వే మంత్రి రాజీనామా చేయాలి : కాంగ్రెస్

ప్రజాశక్తి - కడప

రైలు ప్రమాదం ముమ్మాటికి ప్రభుత్వం విఫలమేనని ఎఐసిసి సభ్యులు బండి జకరయ్య అన్నారు. రైలు ప్రమాదం సంఘటనపై సిబిఐ తక్షణం విచారణ జరిపించాలని అన్నారు. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు, క్షతగాత్రులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కాంగ్రెస్ పార్టీగా డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒరిస్సాలోని బాలాసోర్‌లో జరిగిన కోరమండల్ ఎక్స్‌ప్రెస్ కాంగ్రెస్ పార్టీగా చింతిస్తున్నట్లు తెలిపారు. ఇంత ఘోర ప్రమాదం జరగడం ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. రైళ్ల ప్రమాదానికి, వందల మంది మృతికి బాధ్యత వహిస్తూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కరీం, కిషోర్, కృష్ణారెడ్డి, రత్నం పాల్గొన్నారు.

రుణాలు సక్రమంగా చెల్లించాలి

ప్రజాశక్తి-వీరబల్లి

డ్వాక్రా సంఘ సభ్యులు తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించాలని స్త్రీనిధి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఉదయ్‌కుమార్ అన్నారు. సోమవారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో జరిగిన సిబ్బంది సమీక్షా సమావేశంలో మాట్లాడారు. రుణాలు మంజూరులో తిరిగి చెల్లించడంలో సిబ్బంది పాత్ర నిరంతరం ఉండాలన్నారు.మండలంలోని వీరబల్లి, గడికోట, సానిపాయ, గుర్రాప్పగారిపల్లి గ్రామాలలో ఎక్కువ బకాయిలు ఉన్నాయని వెంటనే చెల్లించేటట్లు చూడాలన్నారు. వైఎస్ఆర్ క్రాంతిపథం ఎపియం ఖాదర్‌వలి మాట్లాడుతూ సమావేశాల్లో తీసుకొన్న రుణాలపై చర్చించి సకాలంలో చెల్లించేలా సభ్యులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా సభ్యులచే ప్రతిజ్ఞ చేయించారు. పర్యావరణ విషయాలను సంఘాల సమావేశాల్లో సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సిసిలు శంకర్, క్రిష్ణయ్య, వెంకటలక్ష్మి, కుల్లాయప్ప, అకౌంటెంట్ రాజు, మరియమ్మ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జనరల్ మేనేజర్ ఉదయ్‌కుమార్

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

స్టేట్ గెస్ట్ ఆవరణంలో మొక్కలు నాటుతున్న కలెక్టర్, ఎమ్మెల్యే

పర్యావరణ పర్యటన అందరి బాధ్యతని కలెక్టర్ గిరీష పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న స్టేట్ గెస్ట్‌హౌస్ ఆవరణ మొత్తం విరివిగా చెట్లను నాటి పచ్చదనాన్ని పెంపొందించేలా కృషి చేయాలని కలెక్టర్ గిరీష, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డిలు అటవీశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలో నూతనంగా నిర్మించిన స్టేట్ గెస్ట్‌హౌస్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాలమైన గెస్ట్‌హౌస్ ఆవరణతో పాటు చుట్టుపక్కల కూడా పచ్చదనాన్ని పెంపొందించడంలో భాగంగా విరివిగా మొక్కలు నాటాలని సోషల్ ఫారెస్ట్ డిఎఫ్ఓకు సూచించారు. మొక్కలు నాటడంతోనే సరి కాదని వాటిని బతికించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇందుకు నీటి వసతి ఏర్పాటు కొరకు బోరు, సంపు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కలెక్టరేట్ మొదట్లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కూడా పచ్చదనం, మొక్కలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్‌అహ్మద్‌ఖాన్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, సోషియల్ ఫారెస్ట్రీ డిఎఫ్ఒ నాగమనేశ్వరి, మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్, తహశీల్దార్ ఎస్.ప్రేమంత్‌కుమార్, ప్రజా ప్రతినిధులు, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు. **రాయచోటి :** రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని రాయచోటి డైట్ కళాశాలలో ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైట్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శివభాస్కర్ మాట్లాడుతూ పర్యావరణానికి చెట్టు, గుండె వంటిదని అన్నారు. ప్లాస్టిక్ నివారణ, మన ముందున్న సవాళ్లు, పర్యావరణ స్పృహ అనే అంశంపై వక్తృత్వ, వ్యాసరచన పోటీలు, గ్లోబల్‌వార్మింగ్ అనే అంశంపై చిత్రలేఖన పోటీ నిర్వహించి గెలుపొందిన వారికి సర్టిఫికెట్, బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో డైట్ కళాశాల అధ్యాపకులు రమాదేవి, రెడ్డెప్పరెడ్డి, ప్రధానోపాధ్యాయులు శివయ్య, జిల్లా సహాయ సైన్స్ అధికారి రామచంద్ర, ఉపాధ్యాయులు ఆంజనేయులు, శంకరయ్య, బాబాఫక్రుద్దీన్, చక్రపాణి, శ్రీనివాసులు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** స్థానిక పుంగనూరురోడ్డు లోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో మదనపల్లె ఎన్ఎస్ఎస్ యూనిట్, బోర్డ్ ఫర్ కమ్యూనిటీ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి కళాశాల ఆవరణములో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై.అరుణ్‌కుమార్ రెడ్డి, హెచ్ఒడిలు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. **నందలూరు :** పర్యావరణ సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జూనియర్ సివిల్ జడ్జి కె.లత అన్నారు. సోమవారం కోర్టులో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణం సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పర్యావరణాన్ని మనమే రక్షించుకోవాలని అందులో భాగంగా మొక్కలు నాటడం, ప్లాస్టిక్ నిరోధించడం చేయాలన్నారు. ప్లాస్టిక్ వాడడం వల్ల కలిగే నష్టాలను వివరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి నరసింహులు, న్యాయవాదులు హెచ్.ఆనంద్ కుమార్, ఎస్.హమ్మద్ అలీ, సెమివుల్లాఖాన్, జి.సుబ్బరామయ్య, పిఎన్. శ్రీనివాసులు, వి.వినయ్ కుమార్, నూర్ మహమ్మద్, కోర్టు కానిస్టేబుల్స్, పిఎల్‌విలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జులేఖబేగం మొక్కలు నాటారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి ఆరోగ్య ఉపకేంద్రం వద్ద వైద్య ఆరోగ్య సిబ్బంది మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ రామచంద్ర, ఎఎన్ఎంలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. **కలికిరి :** చెట్లు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చునని జెఎన్‌టియు ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ వి సత్యనారాయణ విద్యార్థులకు సూచించారు. సోమవారం జెఎన్‌టియు కళాశాలలో ప్రిన్సిపల్ సత్యనారాయణ ఆదేశాలు మేరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.అపర్ణ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విసి రంగజనార్ధన్ పాల్గొని పర్యావరణదినోత్సవం పై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్‌వి.సత్యనా రాయణ పర్యావరణ రహిత జీవనశైలి గురించి వివరించారు. కార్యక్రమంలో బోధన, బోధ నేతల సిబ్బంది, మదనపల్లి ఫారెస్ట్ రేంజ్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. **వాల్మీకిపురం :** అంతరించిపోతున్న ప్రకృతిని కాపాడాలని జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు ప్రభుచరణ్ అన్నారు. సోమవారం స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ ప్రాంతంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు, ప్రజలకు కరపత్రాలు పంచిపెట్టి, అవగాహన కల్పించారు. **పెద్దమండ్యం :** పర్యావరణ పరిరక్షణకు మొక్కలు కీలక పాత్రవహిస్తాయని, ముసలీకుంట సర్పంచ్ జయమ్మ పేర్కొన్నారు. ఎఫ్ఇఎస్ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్నిగిరిజన తాండలల్లో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రెడ్డిప్రసాద్, బాలాజీ, ఎఫ్ఇఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

నిమ్మనపల్లి : రైతులకు వేరుశనగ విత్తనాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వారికి అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే నవాజ్‌బాషా పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన నిమ్మనపల్లెలోని సింగిల్ విండో కార్యాలయం వద్ద ఖరీఫ్ సీజన్‌కు సంబం ధించి ప్రభుత్వం అందిస్తున్న రాయితీ వేరుశనగ విత్తన కాయలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి రైతు సంక్షేమం కోసం ఉచిత విద్యుత్తు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. నేడు ఆయన ఆశయ సాధనలో భాగంగా సిఎం జగన్ రైతుల సంక్షేమం కోసం వైఎస్ఆర్ రైతుభరోసా, పెట్టుబడి సాయం, ధాన్యం కొనుగోలు, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తూ అండగా నిలుస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుంటే, ప్రతిపక్ష నేత చంద్రబాబు మరోసారి మోస పూరిత హామీలతో, ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. మండలంలో 819 క్వింటాళ్ల కే6 రకం, 900 కింటాలు నారాయణి రకం మొత్తంగా 1719 క్వింటాళ్ల వేరుశనగ విత్త నాలను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి నరసింహులు, సింగిల్ విండో అధ్య క్షుడు రెడ్డిశేఖర్‌రెడ్డి, ఆర్‌బికె చైర్మన్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, వైసిపి మండల ఇన్‌ఛార్జి ఆర్ఐ రమణారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్య దర్శి శ్రీనివాసులురెడ్డి, ఎఒ చంద్రశేఖర్, తహశీల్దార్ సిఆర్ మంజుల, ఎంపిడిఒ లీలామాధవి, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు. **కొత్తకోట :** రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ ధ్యేయ మని ఎంపిపి లక్ష్మీ నరసమ్మ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎంపిపి, మాజీ ఉప సర్పంచ్ మాలిక్, రెండో సచివాలయం కన్వీనర్ జివి.రామకృష్ణ, ఐదవ సచివాలయం కన్వీనర్ రమేష్ రెడ్డి, అగ్రికల్చర్ అధికారులు రాజేంద్ర, జ్యోతి, ఆధ్వర్యంలో సబ్సిడీపై వేరుశనగ విత్తనాలను పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రమేష్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **కలకడ:** వేరుశనగ విత్తనాలను పంపిణీ చేసినట్లు ఆర్.బి.కె చైర్మన్ హరినాథ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కోన సచివాలయం పరిధిలో ఉన్న రైతు భరోసా కేంద్రం నందు సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ వేరుశనగ విత్తనాలను రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. నారాయణ రకం విత్తనాలు 30 కిలోల బ్యాగు ధర రూ.1773, కె6 వేరుశనగ విత్తనాల ధర రూ.1674లుగా ధరలు ఉన్నాయని అవసరమైన రైతులు తీసుకుని వెళ్లాలని వారు సూచించారు. కార్యక్రమంలో విహెచ్ఎ అక్రమబాషా, రైతులు పాల్గొన్నారు.

అంగన్వాడీ భవన నిర్మాణాల పరిశీలన

ప్రజాశక్తి-సుండుపల్లి

మండలంలో నాడు-నేడు పథకంలో భాగంగా చేపడుతున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులను సోమవారం డిఇ నాగిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద మాదిగపల్లి, పెద్ద పల్లిబెస్తపల్లి, దిగువ మాదిగపల్లె, రాయవరం జనార్ధన్‌రెడ్డి కాలనీ, ఈడిగపల్లె చెనుము చెట్టుపల్లె, ఎంగమరాజుగారిపల్లెలో జరుగుతున్న అంగన్వాడీ భవన నిర్మాణాలను పరిశీలించినట్లు తెలిపారు. పనుల నాణ్యత గురించి ఆయా ఐసిడిసి సిడిపిఒలను, అంగన్వాడీ కార్యకర్తను అని స్టెంట్లతో చర్చించినట్లు తెలిపారు. వెంగమరాజు గారి పల్లె పరిశీలించి అంగన్వాడీ కార్యకర్తను బండి శ్రీదేవిని పిలిపించుకొని శుక్రవారంలోగా గోడలు నిర్మాణాలను చేపట్టాలని, సిమెంటు ఇటుకలతోనే నాణ్యమైన సిమెంట్ ఇటుకలు కొలతలు సరిపోయేటట్టుగా ఉండాలని సంబంధిత అని స్టెంట్ ఇంజనీర్ ఎఇని సంప్రదించి పనులు ప్రారంభించాలని సూచించారు.

పకడ్బందీగా విద్యా కానుక అమలు : ఆర్‌జెడి

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో సోమవారం జోన్-4 ఆర్‌జెడి వెంకట కృష్ణారెడ్డి, డిప్యూటీ డిఇఒ వరలక్ష్మి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న విద్యాకానుక కిట్ల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌జెడి మాట్లాడుతూ వేసవి సెలవుల అనంతరం 2023-24 విద్య సంవత్సరానికి సంబంధించి పాఠశాల ప్రారంభమైన తొలి రోజే విద్యా కానుక కిట్లను విద్యార్థులకు అందిస్తామన్నారు. ప్రతి విద్యార్థికి ఉచితంగా మూడు జతల యూనిఫాం క్లాత్ (కుట్టు కూలితో సహా), ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, స్కూల్ బ్యాగ్, ట్రై రింగ్వల్ (తెలుగు, ఇంగ్లీషులో ఉండే పాఠ్యపుస్తకాలు), నోట్ బుక్స్, వర్క్‌ను ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. విద్యాకానుకలో నాణ్యతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షణ కమ్యూనిటీ మొగలైజింగ్ ఆఫీసర్ కరుణాకర్, ఎఎల్ఎస్ఒ కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్, ఎంఇఒ రంగనాథయ్య, స్టాక్ పాయింట్ ప్రిన్సిపల్ లీలా శ్రీహరి,సిఆర్‌పిలు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సాధికారత టిడిపితోనే సాధ్యం

ప్రజాశక్తి-ములకలచెరువు

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది మహిళ లక్ష్యాలను నేరవేర్చే దిశగా టిడిపి పయనిస్తోందని టిడిపి బిసిసెల్ అధికార ప్రతినిధి త్యాగరాజు, మాజీ జడ్‌పిటిసి సభ్యుడు శంకర్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు మహిళలు అన్నింటిలో ప్రధాన్యత కల్పిస్తూ ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, దీపం పథకం కింద ఉచితంగా మూడు సిలిండర్లు, 18 నుంచి 50 సంవత్సరాల వరకు ఉన్న మహిళలకు ప్రతి నెల రూ.1500లు, నిరుద్యోగులకు రూ.3వేలు నిరుద్యోగభృతి ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శి సురేష్, మాజీ ఎంపిటిసి సిద్ధయ్య, పాలరాము పాల్గొన్నారు.

రాయితీ గడ్డి విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-పెద్దమండ్యం

పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులు గడ్డి సాగుకు చేయూతనివ్వడానికి గడ్డి విత్తనాలను 50 శాతం సబ్సిడీపై సరఫరా చేసే కార్యక్రమాన్ని సోమవారం ఎంపిపి పూర్ణ చంద్రిక రమేష్, ఎంపిడిఒ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు వైద్య అధికారి డాక్టర్ విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న, జొన్న , అలసందలు పెద్దమండ్యం, కలిచెర్ల, వెలిగల్లు పశువైద్య కేంద్రాల్లో అన్ని రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. కావలసిన రైతులు ఆధార్‌కార్డు నఖలు తీసుకొని రాయితీ విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీధర్‌రావు ,కో-ఆప్షన్ ఖాదర్‌వలి, సర్పంచ్‌లు బాషా, బయ్యరెడ్డి, విశ్వనాధ్ విశ్వనాధ్ రెడ్డి, ఎంపిటిసి జయరామ్, వెటర్నరీ డాక్టర్ ఉషామాన్, నరసింహులు, కేశవ చంద్రమోహన్ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌గా శివశంకర్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లి ఎపిమోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌గా శివశంకర్ రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ప్రిన్సిపల్ రేఖ రాయచోటి మోడల్ స్కూల్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ ఆరో తరగతి ప్రవేశ కొరకు ఈనెల 11న ఆదివారం ప్రవేశ పరీక్ష ఉంటుందని విద్యార్థులు ఏడవ తేదీన పాఠశాలకు వచ్చి హాల్ టికెట్లు పొందవలెనని తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని ఈనెల 7వ తేదీ లోపు పూర్తి చేసిన దరఖాస్తులను పాఠశాలలో అందిచాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు మురళినాయక్, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

ఎఎస్ఐగా జిలానీ బాధ్యతల స్వీకరణ

నిమనపల్లి : నిమ్మనపల్లి పోలీస్‌స్టేషన్ ఎఎస్ఐగా షేక్ అబ్దుల్ ఖాదర్ జిలానీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పోలీసుల సాధారణ బదిలీల్లో భాగంగా ములకలచెరువు పోలీస్‌స్టేషన్ నుంచి నిమ్మనపల్లెకు ఆయన బదిలీ అయ్యారు. ఎస్ఐ రామకృష్ణను కలసి జాయినింగ్ రిపోర్టును అందజేసి బాధ్యతలు స్వీకరించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం :'గడికోట'

ప్రజాశక్తి-గాలివీడు

గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాం ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తోనే సాధ్యమని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గడపగడప కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వెలిగల్లు, గురువాళ్లపల్లెలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏపీ డైరెక్టర్ జ్యుడిషియల్ జల్లా సుదర్శన్‌రెడ్డి, మాజీ లక్కిరెడ్డిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఆవుల నాగభూషణ్‌రెడ్డి, వైస్‌ఎంపిపి మిట్టపల్లి యధుభూషణ్‌రెడ్డి, మైనార్టీ నాయకులు నిజాముద్దీన్, జాకీర్ హుస్సేన్ వెంకటరమణారెడ్డి, ఎంపిడిఒ శేఖర్ నాయక్, తహశీల్దార్ దైవాదీనం, ఎస్ఐ వెంకట్ శివకుమార్, విఆర్ఒలు సచివాలయ సెక్రెటరీ, సచివాల సిబ్బంది, వాలంటీర్లు, ఎంపిటిసిలు, సర్పంచులు, గోరాన్‌చెర్వు ఎంపిటిసి శ్రీనివాసులు, బోరేడేపల్లి ఎంపిటిసి చంద్రారెడ్డిలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న నాయకులు, కార్యకర్తలు

కళాశాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి

బాలికల జూనియర్ కళాశాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని నాగిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినిల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను కళాశాలలో చేర్పించాలని ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి కోరారు. సోమవారం కళాశాలకు సంబంధిత కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. ఆహ్లాదకర వాతావరణంలో, 14 సంవత్సరాలకు పైగా అనుభవం ఉన్న ఉపాధ్యాయులతో ఏర్పాటుచేసిన బాలికల జూనియర్ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎస్.లక్ష్మీనారాయణ, ఎం.నాగేంద్రప్రసాద్, బి. వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

హార్సిలీహిల్స్‌లో అధికారుల పర్యటన

బి.కొత్తకోట : మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్‌లో ఆదివారం పర్యాటక శాఖ అధికారులు డివిఎం గిరిధర్‌రెడ్డి, డిఇ శ్రీనివాసులు పర్యటించారు. విండ్ విజిల్ వైల్డ్ విన్స్ విండ్ ఫాల్ విండ్ నాక్ ఇ రూమ్స్‌ని ఆధునికరించడానికి సాధ్యసాధ్యాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హార్సిలీహిల్స్ ప్రస్తుతం గణనీయమైన అభివృద్ధి జరిగిం దన్నారు. సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చే పర్యాటకుల కొరకు మెరుగైన వసతులు కల్పిస్తు న్నామన్నారు. హార్సిలీహిల్స్ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ అధిక నిధులు కేటాయిస్తోందని చెప్పారు. చరిత్ర కలిగిన హార్సిలీహిల్స్ అభివృద్ధిలో తాము భాగస్వాములు కావడం ఆనందంగా ఉందన్నారు.

ఆక్రమణలో నందిశెట్టివీధి రోడ్డు

- తీవ్ర అవస్థలు పడుతున్న ప్రజలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మూసుకపోయిన రోడ్డు

నగర పంచాయతీ పరిధి లోని నందిశెట్టివీధి దారి పూర్తిగా కుచించుకు పోవడంతో రాకపోకలు సాగించడానికి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పట్టణంలోని మూడో సచి వాలయం పరిధిలోని బిలాలి మసీద్ వెనక వైపు ఉన్న రోడ్డుపైకి పూర్తిగా ఇంటి నిర్మాణాలు చేపట్టడంతో రోడ్డు పూర్తిగా కుచించుకపోయింది. ఆటోలు, ద్విచక్ర వాహనాలు వచ్చిపోవాలన్నా ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయని స్థానిక ప్రజలు పేర్కొన్నారు. ప్రజలు అనారోగ్యం బారినపడినా, అత్యవసర పరిస్థితులు ఏర్పడినా ఆటో కానీ, అంబులెన్స్ కానీ వచ్చి, పోయే పరిస్థితి లేదని వాపోతున్నారు. ఈమధ్య మురుగునీటి కాలువలు నిర్మించిన అధికారులు రోడ్డు ఎక్కడ ఉందో కూడా తెలపలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. మూడో సచివాలయం అధికారులు ఇప్పటికైనా స్పందించి నందిశెట్టివీధిలోని అడ్డంకులను, చెత్తాచెదారాన్ని తొలగించి స్థానిక ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

విధుల్లోకి చేర్చుకోవాలి

- ఎపిఎండిసి కార్యాలయం ఎదుట బాధితుల ధర్నా

ప్రజాశక్తి-ఓబులవారిపల్లి

మండలపరిధిలోని మంగంపేట ఎపిఎండిసి కార్యాలయంలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా ఆర్డర్ ఇచ్చి వెంటనే నిలిపి వేయడం పట్ల 19 మంది బాధితులు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సిపిఒకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట లాడుతు 2006 సంవ త్సరంలో డెంజర్‌జోన్‌లో వున్న మా గృహాలను తొలగించి మాకు ఉద్యోగాలు ఇస్తామని హామీనిచ్చారని తెలిపారు. ఆహామీని పట్టించుకు పోవడంతో వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్. చంద్ర శేఖర్‌రెడ్డిని ఆశ్రయించామని చెప్పారు. ఆయన కృషి వల్ల 2022లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా ఆర్డర్ ఇచ్చారని తెలిపారు. ఎపిఎండిసి ఎంప్లాయిస్ యునియన్ నాయకులు పోకూరిమురళి అసత్య నిరాధారమైన ఆరోపణ వల్ల ఉద్యోగాలను నిలిపివేయడం సరికాదన్నారు. వాస్తవంగా కార్మిక యూనియన్ నాయకులు సిహెచ్.చంద్రశేఖర్‌కు తాము డబ్బు ఇవ్వలేదని మేమంతా పేదవారమని చెప్పారు. అసత్య ప్రచారం చేసిన పోకురిమురళిపై చర్యలు తీసుకొని మాకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు.

ఘాట్ రోడ్డులో నిలచిన ఇసుక టిప్పర్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజంపేట-రాయచోటి ఘాటు రోడ్డులో ఆదివారం ఇసుక టిప్పర్ ఎక్కలేక మొరాయించడంతో ఆదివారం నుంచి సోమవారం వరకు రాజంపేట-రాయచోటికి బస్సు రాకపోకలు ఇరువైపులా నిలిచిపోయాయి. ఆర్‌టిసి వారు ఇరువైపులా ఉన్న ప్రయాణీకులను ఒకే బస్సులో ఎక్కించి ఎటు వెళ్లాల్సిన వారిని అటు తరలించే ప్రయత్నం చేశారు. అధికార యంత్రాంగం స్పందించి ఎట్టకేలకు సోమవారం మధ్యాహ్నానికి టిప్పర్‌ను తొలగించడంతో సమస్య దారికొచ్చింది. రాయచోటిని జిల్లా కేంద్రంగా చేయడంతో రాజంపేట ప్రజలకు ఈ కష్టాలు, తిప్పలు తప్పడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రతి సోమవారం జిల్లాకేంద్రానికి వెళ్లాలంటే కష్టాలు తప్పడం లేదంటున్నారు.

క్రైం కార్నర్

అదనపు కట్నం అడిగిన వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాశక్తి- కలకడ

అదనపు కట్నం అడిగిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ సునీల్ శశికుమార్ తెలిపారు. స్థానిక పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కోన పంచాయతి, బంగారు వాండ్లపల్లిలో నివాసమున్న పటాన్ ఖాదర్‌వల్లి ఖాన్ కుమార్తెను ఎడమచర్ల సచివాలయంలో మహిళా పోలీసులుగా విధులు నిర్వహిస్తున్న పి.షాహిదాను పట్టణంలోని దిగువవీధిలో నివాసమున్న షేక్ నవాబ్‌సాబ్ కుమారుడు షేక్ షమీఉల్లా అను అతనితో 2021, జనవరి 24న ఆమె అమ్మమ్మ నివసిస్తున్న కోనగ్రామంలో వివాహం జరిగింది. పెళ్లి సమయంలో కట్న కానుకలుగా కింద పది తులాల బంగారు ఆభరణాలు, రూ.1.50 లక్షలు నగదుతో పాటు పెళ్లి ఖర్చులన్నీ వారే భరించినట్లు చెప్పారు. వివాహామైన కొన్ని రోజులు అన్యోన్యంగా జీవించారని చెప్పారు. వారికి కొడుకు షఫీఉల్లా పుట్టిన తర్వాత భర్త మద్యానికి బానిసై, ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడి అతని వద్ద ఉన్న డబ్బులన్నీ చెడు వ్యసనాలకు ఖర్చు చేశాడని చెప్పారు. పుట్టినింటి నుంచి అదనపు కట్నం కింద రూ. రూ.3లక్షలు తీసుకొని రమ్మనమని మానసికంగా, శారీరకంగా వేదించినట్లు చెప్పారు. పెద్దమనుషులు సమక్షంలో పంచాయతీ చేసినా అతనిలో ఎటువంటి మార్పు రాలేదన్నారు. భర్త షేక్ షమీవుల్లాపై భార్య షాహిదా ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ సునిల్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

యువతి అదృశ్యంపై..

మదనపల్లె అర్బన్ : పట్టణంలోని ఎస్టేట్‌లో యువతి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు టూటౌన్ఎస్ఐ సి.లోకేష్ రెడ్డి తెలిపారు. ఆయన కథనం మేరకు పట్టణంలోని ఎస్టేట్లో కాపురమున్న నసీబ్ జాన్ కుమార్తె మోఫీదా(20)ఈ నెల 3న ఉదయం ఇంటి నుంచి బయలుదేరి కళాశాలకు వెళతానని చెప్పి వెళ్లి తిరిగి రాలేదని చెప్పారు. సోమవారం మోహిదా తల్లి నసీబ్ జాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.